

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

బుధవారం 22 నవంబర్ 2023


# సంగారెడ్డిలో... కారు దిగిన కౌన్సిలర్లు..!

- హస్తంవైపు మరో 6 మంది కౌన్సిలర్ల చూపు..!
- అధికారకారులో భారీ కుదింపు..!
- అయోమయంలోచింత..! నూతనోత్సాహంలో హస్తం..!

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి నియోజకవర్గ అధికార పార్టీలో భారీ కుదింపులు జరుగుతున్నాయి. మంగళవారం అధికార బీ.ఆర్.ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు హస్తం గూటికి చేరారు. మరో ఆరు మంది కౌన్సిలర్ల బీ.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఒకేసారి ముగ్గురు కౌన్సిలర్లు రాజీనామా చేయడంతో అధికార పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ అయోమయంలో పడ్డట్లు తెలుస్తుంది. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా

వివరాలు 2లో

# జనసంద్రమై గులాబీ వనమైన కోహెడ పట్టణం

- కోహెడ పట్టణంలో హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ రోడ్ షో
- కేసిఆర్ అంటే విశ్వాసం, నమ్మకం, తెలంగాణ సంక్షేమ, అభివృద్ధి రథసారధి
- సతీషన్న అందరివాడు, పేదల పక్షపాతి.. అభివృద్ధి చేశాడు ఆశీర్వదించండి
- కారుకు కేసిఆర్ కు ఓటేయాలి.. హరీష్ రావు
- సతీష్ కుమార్ కు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు





కోహెడ / సిద్దిపేట ప్రతినిది, కోహెడ మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి తో కలిసి కోహెడ వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు కదిలి రాగా రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను ముమ్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ జన ప్రభంజనాన్ని చూస్తూ ఉంటే సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, డిగ్రీ ,జూనియర్ కళాశాల పిల్లలకు తన సొంత ఖర్చులతో అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడురోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, కోహెడ మార్కెట్ యార్డ్ అడగగానే మంజూరు చేసాం, మోయతుమ్మెద, ఎల్లమ్మ వాగులపై 8 చెక్ డ్యాములు 61 కోట్లతో నిర్మించుకొని, శనిగరం చెరువు 23 కోట్లు, సింగరాయ ప్రాజెక్టు 5 కోట్లతో ఒక టీఎంసీ నీళ్లు నిలువ చేసుకొని పుష్కలంగా పంటలు పండించుకుంటున్నామని, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మహిళా సమైక్య, వివిధ సామాజిక భవనాలు నిర్మించుకున్నామని, తండాలు గ్రామపంచాయతీ చేసుకున్నం, ఎస్టిలకు 10% రిజర్వేషన్లు కల్పించాలని అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ వాళ్ళు కరోనా అప్పుడు ఎటు పోయారు,సతీషన్నకు మూడుసార్ల కరోనా వచ్చిన ప్రజల మధ్యలో ఉన్నాడని ప్రజలను కన్నబిడ్డల్లాగా కడుపులో పెట్టుకుని చూసే నాయకుడు సతీషన్న అని హరీష్ రావు అభినందించారు. కర్ణాటకలో 5 గ్యారంటీలు ఏమయినాయి అని కాంగ్రెస్ ను ప్రశ్నించారు ఇప్పటికే కర్ణాటక ప్రజలు మేము ఆగమయినం మీరు ఆగం కాకండి అని తెలంగాణ ప్రజలను కోరుతున్నారు అప్పుడు బిజెపి అధికారంలో ఉన్నప్పుడు 7,8 గంటల కరెంట్ వచ్చింది

వివరాలు 2లో

# పారదర్శకంగా... ఎన్నికల నిర్వహణ ప్రక్రియ.

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ





## ఓడిపోతామన్న భయంతో...
# కేటీఆర్ బూతుపురాణం

- ఆరడుగులోడే ఏమి పీకలే... పొట్టోడివి నువ్వేం పీకుతావ్..
- ఉద్యమ సమయంలో ఎక్కడున్నావ్..?

: దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు.




చేగుంట మేజర్ న్యూస్:- సభ్యత, సంస్కారం లేకుండా బూతులు మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్ కు తగిన బుద్ధి చెబుతామని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు.

వివరాలు 2లో

# సంగారెడ్డిలో...

## కారు దిగిన కౌన్సిలర్లు..!




మొదటిపేజీ తరువాయి...

అధికార పార్టీకి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయి. తాజాగా ముగ్గురు కౌన్సిలర్లు ఒకేసారి పార్టీకి రాజీనామా చేయడంతో సంగారెడ్డిలో అధికార పార్టీ క్యాడర్ అయోమయంలో పడ్డట్టు తెలుస్తుంది. దీంతో అధికార పార్టీ భారీ మూల్యం చెల్లించుకునే అవకాశాలు ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే నియోజకవర్గంలోని గ్రామాల్లో అధికార పార్టీపై ప్రజల్లో అసంతృప్తి ఉండడం.చింత ప్రభాకర్ ప్రచారాలకు ప్రజలు పెద్దగా ఆదరణ చూపకపోవడం ఆ పార్టీపై నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వ్యతిరేకత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అంతేకాకుండా చింతా ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిపై ప్రజలు ఆలోచనలో పడ్డట్టు తెలుస్తుంది.ఒకవేళ చింతా ప్రభాకర్ గెలిచినా మరెవరో పెత్తనం చెలాయించే పరిస్థితి ఉన్నట్లు కొన్ని గ్రామాల్లోని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఆ పార్టీలో నాయకుల మధ్య సమన్వయం లేకపోవడం ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇప్పుడు రాష్ట్రంలో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత అదే సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరు సూత్రాల మేనిఫెస్టో పై ప్రజల్లో ఆలోచన ధోరణి ప్రారంభమైనట్లు తెలుస్తుంది.దీంతో ఇప్పటికే సంగారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన జగ్గారెడ్డి ఎమ్మెల్యే గా ఉండడం, ఒకవేళ రాష్ట్రంలో ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వస్తే జగ్గారెడ్డికి ప్రాధాన్యత లభిస్తుంది అన్న ప్రచారం నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది.దీంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డినే మరోసారి గెలిపించుకుంటే తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది అన్న ఆలోచనలో ప్రజలు ఉన్నట్లు తెలుస్తుంది. దీనివల్ల అధికార పార్టీ కన్నా ప్రతిపక్ష పార్టీపై సంగారెడ్డి ప్రజలు సానుకూల దృక్పథంతో ఉన్నట్లు పలు గ్రామాల్లోని ప్రజలు అంటున్నారు.అయితే మంత్రి హరీష్ రావు మంత్రాంగం సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలపై పెద్దగా ప్రభావం చూపనట్లే తెలుస్తుంది.అధికార పార్టీ తాము చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఒకవేళ తామే ప్రభుత్వంలోకి వస్తే చేయబోయే అభివృద్ధిని వివరించాల్సింది పోయి అస్తమానం కాంగ్రెస్ జపం చేస్తుండడం ప్రజల్లో అధికార పార్టీపై అనుమానాలకు తావిస్తోంది.అయితే ఎన్నికలకు ఇంకో వారం గడువు ఉండగా ఈ సమయంలో ఓటర్లలో మార్పు తేవచ్చు అన్న అధికార పార్టీ ఆలోచనకు కౌన్సిలర్లు రాజీనామా ఆ పార్టీకి పెద్ద దెబ్బగా పరిగణించవచ్చు. అంతేకాకుండా ఇంకో 6 మంది కౌన్సిలర్ల చూపు హస్తంవైపు మల్లడం అధికార పార్టీలో గుబులు మొదలైనట్లు తెలుస్తుంది. అంతేకాకుండా సదాశివపేట,కొండాపూర్, కంది మండలాల నుంచి మరికొందరు నాయకులు కారుదిగే యోచనలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం.అసలు సంగారెడ్డి నియోజకవర్గంలో బీ.ఆర్.ఎస్ పార్టీపై ప్రజల్లో ఇంత తీవ్రస్థాయిలో వ్యతిరేకతకు గల కారణాలు ఆ పార్టీ విశ్లేషించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తుంది.సంగారెడ్డి అధికార పార్టీ టికెట్ చింతా ప్రభాకర్ కు కేటాయించినప్పటినుండే ఆయన ద్వితీయ స్థాయి నాయకులతో కలుస్తున్నట్లు అంతకుముందు ఎవరితో సరిగ్గా కలవడం గానీ నియోజకవర్గ ప్రజలకు మొక్కుబడిగానైనా కలిసిన దాఖలాలు లేవనీ అనుకుంటున్నారు. ఇప్పటికిప్పుడు బీ.ఆర్.ఎస్ పార్టీ తరపున తాను పోటీ చేస్తున్నాననీ తనను గెలిపించుకోవాలని ప్రచారాలు ప్రారంభిస్తే ఇప్పుడు మేము మీకు సహకరించాలా అంటూ నియోజకవర్గం ద్వితీయ స్థాయి నాయకత్వం, గ్రామాల ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నట్లు తెలుస్తుంది.దీనికి తోడు బి.జె.పి పార్టీ అభ్యర్థి పులిమామిడి రాజు సదాశివపేట,సంగారెడ్డి మండలాలలో గట్టి ప్రభావం చూపే అవకాశాలు ఉండడంతో అధికార పార్టీ అంతర్మాదనంలో పడ్డట్లు తెలుస్తుంది.వీటన్నింటికీ అధికార పార్టీ నాయకత్వ లోపమే కారణం అన్న అపవాదు ప్రచారంలో ఉంది. అయితే నేడు సంగారెడ్డి నియోజకవర్గం లో బీ.ఆర్.ఎస్ పార్టీ వేలవేల పోవడానికి చింతా ప్రభాకర్ నిర్లక్ష్యమే కారణంగా తెలుస్తుంది. ఇంకో వారంలో ఎన్నికలు ఉండగా కండువాలు మార్చే నేతలను ఆ పార్టీ ఎలా కాపాడుకుంటుందో చూడాలి.అంతేకాకుండా ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయడం అధికార పార్టీ అభ్యర్థి చింతా ప్రభాకర్ కు పెను సవాలుగానే పేర్కొనవచ్చు. సంగారెడ్డి నియోజకవర్గంలోనీ చాలా మటుకు గ్రామాలలో క్షేత్రస్థాయిలో బలహీనంగా ఉన్న అధికార పార్టీ నీ గెలుపు దారి పట్టించడం చింతా ప్రభాకర్ కు కత్తి మీద సాములా మారింది. అంతేకాకుండా కాంగ్రెస్ అభ్యర్థి జగ్గారెడ్డి,బి.జె.పి అభ్యర్థి పులిమామిడి రాజు లను తట్టుకొని, సొంత పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను అధిగమిస్తూ ఏడు రోజులు ప్రచారాలు సాగించడం పెద్ద తలనొప్పిగా మారినట్లు తెలుస్తుంది.మరి ప్రజలు సంగారెడ్డి నియోజకవర్గంలో మార్పు కోరుతారో లేదో వేచి చూడాల్సిందే.

# జనసంద్రమై గులాబీ వనమైన కోహెడ పట్టణం

మొదటిపేజీ తరువాయి...

ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ 3 గంటల కరెంటు ఇస్తుంది అన్ని ధరలు పెంచిర్రు అని బాధపడుతున్నారని కాంగ్రెస్ వాళ్ళని నమ్మితే కైలాసంలో పెద్ద పాము మింగినట్టు అయితది మన పరిస్థితి అని హరీష్ రావు అన్నారు. వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు అవసరమో తెలియని వ్యక్తి పిసిసి అధ్యక్షుడు అయ్యాడని హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాటేమో కానీ ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారడం ఖాయమని గతి లేని సంసారం చేయవచ్చు కానీ శృతి లేని సంసారం చేయలేమని హరీష్ రావు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళండి ప్రజలలో చర్చ పెట్టండి, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను అందరికీ వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోహెడ మండలానికి మినీ స్టేడియం, ఓపెన్ జిమ్, బస్వాపూర్ నుండి పోరెడ్డిపల్లె మీదుగా డబుల్ రోడ్డు మంజూరు చేయిస్తానని, కోహెడ మండలానికి కావలసిన సమగ్ర అభివృద్ధి కోసం సతీష్ అన్నతో కలిసి చేస్తానని హరీష్ రావు తెలిపారు.

ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయనకు మద్దతుగా వివిధ పార్టీల నుండి నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు.

### ఓడిపోతామన్న భయంతో...

# కేటీఆర్ బూతుపురాణం

### : దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు...

మొదటిపేజీ తరువాయి...

చేగుంట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ,మంత్రి కేటీఆర్ పై విరుచుకపడ్డారు. దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉన్న తనపై సంస్కారం లేకుండా దుబ్బాక ప్రజా తీర్పును అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్ ,తెలంగాణ ఉద్యమ సమయంలో ఎక్కడున్నావని ప్రశ్నించారు. అమెరికాలో ఉంటూ బాత్రూంలు కడుగుతూ, బాసన్లు తోముకునే నువ్వు తండ్రి పేరు చెప్పుకొని గెలిచావని ఎద్దేవా చేశారు. దౌల్తాబాద్ లో జరిగిన సభలో కేటీఆర్ మాట్లాడిన భాష సరిగాలేదని ,తనకు తల్లిదండ్రులు మంచి సంస్కారం నేర్పారని ,క్రమశిక్షణ గల పార్టీలో ఉంటున్నానని, కెటిఆర్ ను కించపరిచే భాషను వాడనని ,అయినప్పటికీ తనపై మాట్లాడినందుకు తాను కూడా మాట్లాడాల్సి వచ్చిందని పేర్కొన్నారు. 2001 నుండి 2007 ఉద్యమ సమయంలో లేని నువ్వు ఉద్యమం చేసిన వారిపై అవాకులు, చవాకులు మాట్లాడడం నీ అవివేక సంస్కారానికి నిదర్శనమని అన్నారు. తెలంగాణ మలి దశ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన శ్రీకాంత్ ఆచారి తల్లి శంకరమ్మ ఇప్పుడు ఎక్కడ ఉందని ప్రశ్నించారు. నీచమైన భాష మాట్లాడే మీ సంస్కారం దుబ్బాక ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీయటమేనని పేర్కొన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా ఆరడుగుల బుల్లెట్ అంటూ వచ్చినోడు సైతం ఏమీ పీక లేదని,పొట్టోడివైన నువ్వు ఎంపీకగలవని మండపడ్డారు. ఉప ఎన్నికల సందర్భంగా తన మేనిఫెస్టో చూస్తూ, ఉద్యోగ భృతి ఇవ్వలేదని పేర్కొన్న నువ్వు 2018 ఎన్నికల సందర్భంగా మీ అయ్యా ,నువ్వు రాసిన మేనిఫెస్టో ఏమైనా అమలు చేసారా అని ప్రశ్నించారు. ఎన్నికల కమిషన్ కు సమర్పించిన మేనిఫెస్టో లోని 12వ పేజీలో నిరుద్యోగులకు 3016 నిరుద్యోగ భృతి ,డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కొనసాగింపు, ఇల్లు కట్టుకునే వారికి ఐదు నుంచి ఆరు లక్షల రూపాయల డబ్బులు ఇస్తానన్న హామీలు నెరవేర్చలేని మీరు నన్ను ప్రశ్నించే హక్కు లేదని మండిపడ్డారు. దుబ్బాక ఎన్నికల్లో గెలిచి రఘునందన్ రావు సత్తా చూపెడతానని, కే.సి.ఆర్ ,కే.టి.ఆర్ ఇంటికి పోవాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో బిజెపి సీనియర్ నాయకుడు తీగల భూమలింగం గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, సీనియర్ నాయకుడు వెంగళరావు, నియోజకవర్గ కోకన్వీనర్ గోవింద్ కృష్ణ, మాజీ ఎంపీపీ పాండు, మాజీ ఏఎంసీ చైర్మన్ సుజాత, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, మాజీ సర్పంచులు నాగభూషణం, రఘువీరారావు, యువ మోర్చా మండల శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్, ఓ బి సి కార్యవర్గ సభ్యులు గణేష్ మాజీ ఎంపీటీసీ హరిశంకర్, ఉప సర్పంచ్ల ఫోర మండల శాఖ అధ్యక్షులు గిరి గౌడ్, ఉపసర్పంచులు రామచంద్రం, సీనియర్ నాయకులు బిక్షపతి, యాదగిరి, సాయి బాబా తో పాటు బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పారదర్శకంగా...

## ఎన్నికల నిర్వహణ ప్రక్రియ.



మొదటిపేజీ తరువాయి...

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఎన్నికల ప్రక్రియను పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు,నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులతో సీఈఓ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణతో ముడిపడిన వివిధ అంశాలకు సంబంధించిన నివేదికలను అందించడంలో జాప్యం చేయకుండా సకాలంలో పంపించాలన్నారు.ఎనభై ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యాంగులకు వారి ఇళ్ల వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా చేపట్టిన ఏర్పాట్ల గురించి జిల్లాల ఎన్నికల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లు, పోలింగ్, కౌంటింగ్ కోసం చేపట్టిన చర్యల పై ఆరా తీసారు. నూతన ఓటర్లకు పోస్టల్ శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాటి వివరాలను సమర్పించాలన్నారు. ప్రతి ఓటరుకు ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ చేయాలని, ప్రతి రోజూ ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై నివేదిక అందించాలని, ప్రతి రోజూ నోడల్ అధికారి ద్వారా ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ పై రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవిఎం ల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు.పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, శిక్షణల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈవిఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, సభలు నిర్వహించుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి సువిధ పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిర్ణీత గడువులో అనుమతులు మంజూరు చేయాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్పందిస్తూ, ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, ఐదు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో కదిలి వచ్చిన గులాబీ దండు

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి రోడ్ షోకు అద్భుతమైన స్పందన
- ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయం ఖాయం మున్సిపల్ చైర్మన్ కొలన్ రోజా బాల్ రెడ్డి
- గల్లీ గల్లీలో జై కేసీఆర్ నినాదాలు..జై జిఎంఆర్ అంటూ నినాదాలు
- ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చాం..
- రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం..
- అరచేతిలో వైకుంఠం కాంగ్రెస్ కే సాధ్యం
- బొల్లారం రోడ్ షోలో ఎమ్మెల్యే జిఎంఆర్
- బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పి. సంతోష మహేందర్ రెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన బొల్లారం మున్సిపాలిటీని సీఎం కేసీఆర్ నాయకత్వంలో దశాబ్ది కాలంలో ప్రగతికి ప్రతీకగా తీర్చిదిద్దామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే నవంబర్ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని పటాన్చెరు శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార రోడ్ షో లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో వివిధ కాలనీలలో నిర్వహించిన రోడ్ షో కి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు, పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా నివసించే బొల్లారం మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఇంటింటికి రక్షిత మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు.అర చేతిలో వైకుంఠం చూపించే కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించవద్దని కోరారు. 11సార్లు నమ్మి అధికారం అప్పగిస్తే చేసింది ఏమీ లేదని అన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు స్ఫూర్తిగా తీసుకుంటున్నాయని తెలిపారు.భవిష్యత్తులో మరింత అభివృద్ధి కొనసాగాలంటే నవంబర్ 30న జరగబోయే ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పులగుర్ల సంతోష మహేందర్ రెడ్డి బొల్లారం మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యురాలు పులగుర్ల సంతోష మహేందర్ రెడ్డి తమ అనుచరులతో కలిసి మంగళవారం బొల్లారంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార సభలో పటాన్చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బొల్లారం మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీకి ఎదురులేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోలన్ రోజా బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు వి. వేణు పాల్ రెడ్డి, నిహారిక వరప్రసాద్ రెడ్డి,స్థానిక నాయకులు వి.యాదిరెడ్డి, కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బొల్లారంలో బిఆర్ఎస్ భారీ ర్యాలీ

**అనుచరణ గణంతో ర్యాలీ నిర్వహించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి**

**ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజయం ఖాయం**



జిన్నారం మేజర్ న్యూస్:బిఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ బొల్లారంలో మంగళవారం భారీ ఎత్తున నిర్వహించారు. ముఖ్యంగా ఇటీవల బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన అనుచరులతో కలిసి భారీ ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కార్యాలయం నుంచి ఆయన ఆధ్వర్యంలో కార్యకర్తలు పార్టీ జెండా పట్టుకుని భారీ ఊరేగింపుగా బయలు దేరారు. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని గెలిపించాలి, బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ప్రచార ర్యాలీ నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం తథ్యం అని గూడెం మహిపాల్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఆనంద్ కృష్ణారెడ్డి అన్నారు.

# బిజెపి అభ్యర్థిని భారీ మెజార్‌తో గెలిపించండి.



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; భారతీయ జనతా పార్టీ గజ్వెల్ అసెంబ్లీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి అని మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయితి కాళ్ళకల్ గ్రామంలో ఇంటింటికీ ప్రచారంలో మఖ్యఅథిదిగా రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ ఉపాధ్యక్షులు కాళ్ళకల్ సర్పంచ్ నత్తి మల్లేష్ హజ్రై ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో బీజేపీ మనోహరబాద్ మండల అధ్యక్షులు కమ్మరి నరేందర్ చారి, బిజెవైయం నాయకులు కుమ్మరి నాగరాజ్,మండల ప్రధన కార్యధర్శి వేంకటేశ్, మండల ఉపాధ్యక్షుడు కొల్తూరి నరేష్ గౌడ్, కుమ్మరి కృష్ణ మండల నాయకులు, కాళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కూతురి మల్లేశ్ , మండల నాయకులు కుమ్మరి క్రీష్ణ, భోల్లబోయిన ఏల్లేశ్ యదవ్, నత్తి బాలరాజు, మురలి, అరికేల బాలక్రిష్ణ, అంజనేయులు, అశోక్, శ్రీను, గోపాల్, శివారామ్, శ్రీకాంత్,వుట్లనాగరాజు, నర్సింలు,కాళ్ళకల్ మరియు, జీడిపల్లి బిజెపి - బిజెవైయం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి



మనోహరాబాద్ మేజర్ న్యూస్ ; మనోహరాబాద్ మండలం పలు గ్రామాలలో రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి సీఎం కేసీఆర్ ను మూడోసారి గెలిపించాలని అన్నారు. ముప్పిరెడ్డిపల్లి, కుచరం, జీడిపల్లి, దండుపల్లి, ప్రతి గ్రామాలలో రోడ్ షో నిర్వహించారు. ఆయన



మాట్లాడుతూ కేసీఆర్ చేసిన పథకాలను కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఇంటింటికి మంచినీరు సౌకర్యం, 24 గంటల కరెంటు మరెన్నో పథకాలను నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర మహేష్ ,ఎలక్షన్ రెడ్డి,ఎంపీపీ పురం నవనీత రవి, నాయకుని రేఖ మల్లేష్, జావిద్ పాషా, రాహుల్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి హరీష్ రావుకు లక్షన్నర మెజారిటీ ఖాయం



మేజర్ న్యూస్,నంగునూర్:- బీఆర్ఎస్ అభ్యర్థి,మంత్రి హరీష్ రావుకి లక్షన్నర మెజార్టి ఖాయమని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.మంగళవారం నంగునూరు మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంక్షాపూర్, మైసంపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. మూడో సారి బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సోసైటీ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి,జడ్పీటీసీ తడిసిన ఉమా, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, సర్పంచులు పినకేశి శ్రీనివాస్ రెడ్డి, గంధమాల స్వరూప రాజెల్లయ్య,ఉపసర్పంచ్ పిల్లి స్వప్న రవీందర్, ఎంపీటీసీ శనిగరం బాబు,కోఆప్షన్ సభ్యులు ఎం.డీ.రహీం, నాయకులు రాంచంద్రా రెడ్డి, బద్దిపడగ కిష్టారెడ్డి, కూతురు రాజిరెడ్డి,దువ్వల మల్లయ్య,రాగుల సారయ్య,మహిపాల్ రెడ్డి,రమేష్ గౌడ్, నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,గోవిందారం రవి,రంగు రాజు గౌడ్,బూసిరెడ్డి రవీందర్ రెడ్డి, పిల్లి శ్రీనివాస్, పిల్లి రాజు, మహిళా నాయకురాలు గుడికందుల పద్మ, రాములమ్మ,మాజీ, తాజా ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గల్లీ లీడర్ కాదు గరీబోళ్ల లీడర్ : టీఎస్‌హెచ్‌డిసి చింతా ప్రభాకర్..



సంగారెడ్డి సూర్య. మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్. చింతా ప్రభాకర్ కు వార్డు వార్డున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంగళ హారతులతో గజమాలతో డప్పు చప్పులతో పూల వర్షంతో వార్డు సభ్యులు చింత ప్రభాకర్ కు స్వాగతం పలుకుతున్నారు. వార్డుల్లో పర్యటించి ప్రజలకు అభివాదం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. మోసపోతే మోసపడద్దని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు ఓటు వేసే విషయంలో ఆలోచించి వేయాలని సూచించారు. అందుబాటులో ఉండే నాయకుడికి ఓటు వేసి గెలిపించి తమ వార్డులను మరింత అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు వివరించారు. గత ఐదు సంవత్సరాలు ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను నా సమస్యగా పరిష్కారానికి కృషి చేసినట్లు ప్రజలకు స్పష్టం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే సేవకుడిగా పనిచేస్తానని చింతా ప్రభాకర్ ప్రజలకు అభ్యర్థించారు. కార్యక్రమంలో సి డి సి చైర్మన్ కాసాలా బుచ్చిరెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి , పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్లు సోహెల్ అలీ , నక్క మంజులత నాగరాజ్ గౌడ్ , పవన్ నాయక్ , టిఆర్ఎస్ నాయకులు బొంగుల రవి, నర్సింగ్ రావు , బీరయ్య యాదవ్ , డాక్టర్ శ్రీహరి , వివిధ వార్డుల కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కారు పార్టీ జోరు ప్రచారం హోరు హ్యాట్రిక్ విజయం బిఆర్ఎస్ దే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని దౌల్తాబాద్ సిరూర్, మహబత్ పూర్ ,మాదాపూర్, షాపూర్ , జంమ్గి నల్లపల్లి , ఇంటికే పల్లి, శంషోద్దిన్ పూర్ , హుల్గేరా గ్రామాలలో మంగళవారం నాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో, మరియు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక నేతలు పార్టీ కార్యకర్తలతో కలిసి.. క్రాంతికిరణ్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా స్థానికులను ఓట్లు వేయాలని అభ్యర్థించారు. క్రాంతికిరణ్ కెసిఆర్ బిఆర్ఎస్ మేనిఫెస్టో హామీలను వివరిస్తూ.. కారు గురుతుకే ఓటు వేయాలని స్థానికులను అభ్యర్థించారు.గ్రాండ్ వెల్కమ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికోడ్ మండలంలోని దౌల్తాబాద్ సిరూర్ మాదాపూర్ వివిధ గ్రామాలలో అందోల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కు బ్రహ్మరథం పట్టారు. పటాకులు , డప్పు కళాకారుల ఆటపాటలు, కార్యకర్తల నృత్యాలు చేస్తూ జై క్రాంతన్న నినాదాలతో హోరేత్తించారు. ఎన్నికల ప్రచారం లో భాగంగా సిరూరు చౌరస్థలోని ఓ హోటల్ లో క్రాంతికిరణ్ సందడి చేశారు. స్వయంగా టీ పెట్టారు. దౌల్తాబాద్ లో నాయకులు జైరాం కు ఆప్యాయంగా పలకరించాడు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా.. దౌల్తాబాద్ లోని సిరూరు లోని ఓ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహబత్ పూర్ గ్రామంలోని రెండు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా క్రైస్తవ మత పాస్టర్లు ఆశీర్వాదం అందజేశారు.

మంగళ హారతులుఆశీస్సులు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ కు ఆయా గ్రామాల మహిళలు ఘన స్వాగతం పలికారు. నుదుట కుంకుమ తిలకం దిద్ది మంగళహారతులు ఇచ్చి విజయభవ అంటూ ఆశీస్సులు అందజేశారు ఈయొక్క కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, జడ్పిటిసి మల్లికార్జున్ పటేల్, ప్రధాన కార్యదర్శి శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, వరం ఉపాధ్యక్షుడు తుకారాం, సర్పంచ్ ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పటేల్,టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నజీం పటేల్,యూత్ అధ్యక్షుడు అంజి, ఎంపీపీ కోఆప్షన్ నెంబర్ ఆబేద్ పటేల్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసే విధానంపై ముద్రించిన ఫ్లెక్సీని ప్రదర్శించిన జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్




సిద్దిపేట్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించేందుకు పోలింగ్ రోజు ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం , వివి ప్యాట్ ద్వారా ఓటు వేసే విధానంపై ఫ్లెక్సీని ప్రదర్శిస్తామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు చేరిన ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ముద్రించిన ఫ్లెక్సీని జిల్లా కలెక్టర్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు వేసే సమయంలో ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై పోలింగ్ రోజు అవగాహన కల్పించేందుకు జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ద్వారా ఓటు వేసే విధానంపై ఫ్లెక్సీని ప్రదర్శిస్తామని అన్నారు. పోలింగ్ రూమ్ లోకి వెళ్ళిన తర్వాత బ్యాలెట్ యూనిట్ లో ఎలా ఓటు వేయాలి, మీరు ఎంచుకున్న అభ్యర్థి కి ఎలా ఓటు వేయాలో ఫ్లెక్సీలో క్లియర్ గా చూపించడం జరిగిందని అన్నారు. అలాగే ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్ సలహా కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పిస్తామని ఓటర్ల అందరూ తప్పకుండా ఎన్నికల్లో ఓటు హక్కును ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ రవికుమార్, ఎలక్షన్ సూపరింటెండెంట్ రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరగడానికి ప్రజలు సహకరించాలి..

**– మర్కుక్ ఎస్సై శంకర్**



మర్కుక్ మేజర్ న్యూస్: ఎన్నికల నిర్వహణలో ప్రజలు,వివిధ పార్టీల నాయకులు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని మర్కుక్ ఎస్సై శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన మర్కుక్ లో పోలీసు జిల్లా ఎస్పీ ఎన్ శ్వేత ఆదేశాల మేరకు శాంతి భద్రతల విషయంలో ప్రజలకు నమ్మకం కల్పించేందుకు పోలీసులు, పోలీసు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా మర్కుక్ ఎస్సై శంకర్ మదర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నిర్వాహణ లో ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని,ప్రజలకు భరోసా కల్పించేందుకు పోలీసు కవాతు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సిబ్బంది పాల్గొన్నారు.

## సదాశివపేటలో బీజేపీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం



సదాశివపేట మేజర్ న్యూస్: సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట పట్టణంలో 1, 11,12, 13వ వార్డులలో పియమ్ఆర్ యువసేన సభ్యులు గడప గడపకు వెళ్లి కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించ వలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఒక కౌన్సిలర్ స్థాయి నుండి అతి తొందరగా ఇంత పేరు సంపాదించడం అనేది ఎవ్వరికీ సాధ్యం కాదని, ఇదంతా వారు చేసిన మంచి పనుల వల్లనే సాధ్య మైందని ఇంకా ఎమ్మెల్యే గా గెలిపించి అసెంబ్లీ కి పంపితే మరింత అభివృద్ధి సాధించు కోవచ్చని ప్రజల కు తెలియ పరుస్తూ ఈ సారి సంగారెడ్డిలో బీజేపీని గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగం అనిల్, సురేష్, రవి కుమార్, సుభాష్, మాదాసు పరమదాసు, అంజనేలు గౌడ్, సుభాష్, వేణు, శివ మిన్ పూర్ రవి కుమార్ మరియు పీఎంర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## అద్దె ప్రాతిపదికన బస్సులు సరఫరా చేయబడును.

**డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి**



సిద్దిపేట ప్రతినిది, మేజర్ న్యూస్; శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులకు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అయ్యప్ప స్వామి దర్శనార్థం మండల పూజకు మరియు మకర జ్యోతి దర్శనార్థం శబరిమలై వెళ్లే భక్తుల సౌకర్యం సిద్దిపేట డిపో నుండి ప్రత్యేక అధునాతనమైన సౌకర్యవంతమైన సూపర్ లగ్జరీ మరియు డీలక్స్ బస్సులను అద్దే ప్రాతిపదికన అతి తక్కువ ఛార్జీలతో సరఫరా చేయడం జరుగుతుందని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి మంగళవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఇద్దరు మణికంఠ స్వాములకు ఇద్దరు వంట వారికి మరియు స్వాముల లగేజీ అవసరాల నిమిత్తం ఒక మనిషికి సీట్లు లేకుండా ప్రయాణం ఉచితంగా అనుమతించబడునని అన్నారు.శబరిమల యాత్ర మార్గంలో అన్ని తీర్థ స్థలాలు దర్శించుకునే సౌకర్యం ఇవ్వబడుతుందని సూచించారు.అధునాతన పూర్తి సౌకర్యవంతమైన బస్సులు సుశిక్షకులైన డ్రైవర్ల సారథ్యంలో అద్దె ప్రాతిపదికన బస్సులు సరఫరా చేయబడునని చెప్పారు.అయ్యప్ప స్వామి భక్తులందరూ సిద్దిపేట డిపో అందజేస్తున్న ఈ సదుపాయన్ని వినియోగించుకుని అయ్యప్ప స్వామిని దర్శించి సకల సౌభాగ్యాలు పొందవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.

మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ 9959226271, అసిస్టెంట్ మేనేజర్ 7382875119 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

## ఇబ్బందులకు తావు లేకుండా కొనుగోల్లు జరపాలి

**–చింతమడక, తోర్నాల ఐకెపి సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఆర్డిఓ జయదేవ్**



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐకెపి సెంటర్ నిర్వాహకులు కొనుగోల్లు జరపాలని డిఆర్డిఓ జయదేవ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల, చింతమడక గ్రామాలల్లోని ఐకెపి సెంటర్లను ఆయన ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కొనుగోళ్లకు సంబంధించిన రికార్డుల వివరాలను ఐకెపి ఎపిఎం విజయనిర్మలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన అన్ని ఏర్పాట్లను సెంటర్ల నిర్వాహకులు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి హనుమంత రెడ్డి,భాగ్యలక్ష్మి, వివోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన పలువురు నాయకులు



సదాశివపేట మేజర్ న్యూస్ : ప్రచారంలో భాగంగా ఈ రోజు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై చింతా ప్రభాకర్ అన్న చేతుల మీదుగా అంకేనపల్లి గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యం గోపాల్ మరియు కుమార్ , బిరయ్య,యం చంద్రన్న,యం ఆగమయ్య, కే శంకర్ లక్ష్మణ్, మరియు కొనపూర్ గ్రామం లోని కాంగ్రెస్ పార్టీ కి చెందిన 5వార్డు మెంబర్ పడమటి శివకుమార్ ,మద్దికుంట గ్రామంలోని భారతీయ జనతా పార్టీకి చెందిన అశోక్ బి ఆర్ ఎస్ పార్టీ లో శివరాజ్ పాటిల్ గారి అధ్వర్యంలో చేరడం జరిగింది.

సూర్య

బుధవారం 22 నవంబర్ 2023

# పల్లెల్లో బీఆర్ఎస్ హవా..!

-హ్యాట్రిక్ సీఎంగా కేసీఆరే..

-పిలిస్తే పలికేది హరీష్ రావు..

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ



చిన్నకోడూర్, మేజర్ న్యూస్: పల్లె పల్లెల్లో బీఆర్ఎస్ హవానే కనపడుతుందని..చిన్న,పెద్ద,మహిళలను ఎవ్వరినీ పలకరించినా కారు గుర్తుకు 99 శాతం ఓట్లు వేసి,అత్యధిక మెజార్టీతో హరీష్ రావును గెలిపిస్తామంటూ ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణశర్మ, ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఇబ్రహీంనగర్ గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి హరీశ్ రావు పక్షాన సర్పంచి నెమలి శభాష్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి హరీష్ రావు కృషితో సిద్దిపేట నియోజకవర్గం లోని ప్రతి పల్లే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల ఫలాలు గడప గడపకు చేరాయన్నారు.పదేండ్లలో ప్రతి పల్లె,పట్నం అభివృద్ధి చెంది ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు.గతంలో ఇబ్రహీంనగర్ ఎట్లుండే..అభివృద్ధితో గ్రామం ఇప్పుడు ఎట్లా మారిందో మరువద్దన్నారు. సర్పంచ్ నెమలి సుభాష్ సారధ్యం..మంత్రి హరీష్ రావు ఆశీస్సులతో నూతన గ్రామ పంచాయితీ భవనం,సీసీ రోడ్లు,బీటీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు.గ్రామంలో మరిన్నీ అభివృద్ధి పనులు ఎన్నికల తర్వాత చేసుకుందామని తెలిపారు. మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే నని..కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు,రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం,రూ.400 కే గ్యాస్ సిలిండర్, కేసిఆర్ బీమా,సౌభాగ్య లక్ష్మి రూ.3వేలు, రైతుబంధు ఎకరాకు రూ.16వేలు,ఆసరా పింఛన్లు విడుదల వారీగా రూ.5 వేలు వంటి అనేక సంక్షేమ పథకాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. మెజార్టీ లో ఒక గ్రామానికి ఇంకో గ్రామం పోటీ పడాలన్నారు. మేము హరీష్ రావు వెంటే ఉంటామని గంపగుత్తగా తమ ఓట్లు కారు గుర్తుకు వేస్తామంటూ బేడ బుడగజంగాల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భారాస గ్రామశాఖ అధ్యక్షుడు మధుసూదన్,డిసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం,ఏఎంసి వైస్ చైర్మన్ ములుకల కుంటయ్య, ఉప సర్పంచ్ లావణ్య మల్లేశం, పిఏసిఎస్ చైర్మన్ లు బొడిగె సదానందం గౌడ్,ములుకల కనకరాజు,బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఆకుల సుశీల,నాయకులు ముక్కీస సత్యనారాయణ రెడ్డి,కొండం రవీందర్ రెడ్డి,ములుకల మల్లేశం, బైండ్ల సుధాకర్, కన్నెబోయిన రాజు యాదవ్,శివవ్వ,సరోజన,కనకవ్వ పాల్గొన్నారు.

# అభివృద్ధిపై ప్రశ్నిస్తే బెదిరింపులా

- బెదిరింపు రాజకీయాలు సరికావు

-దమ్ముంటే మండల అభివృద్ధిపై చర్చకు రావాలి

- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లాల రమేష్ గౌడ్



సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్: మండల అభివృద్ధిపై ప్రశ్నించిన బిజెపి నేతలపై మండల బీఆర్ఎస్ నాయకులు బెదిరింపులకు దిగడం సరికాదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లెల్ల రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన మండలంగా ఏర్పడిన నారాయణరావుపేటలో అభివృద్ధి కుంటుపడిందని ఈ విషయమై తమ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తే వారిపై ప్రజాప్రతినిధి హోదాలో ఉండి బీఆర్ఎస్ నాయకులు అంతు చూస్తామని బెదిరించడం సరికాదన్నారు. వారికి నిజంగా మండల అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉంటే మండల కేంద్రంలో తమతో చర్చ కు రావాలన్నారు. బీఆర్ఎస్ నాయకులకు నిజంగా ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే మండలాన్ని అభివృద్ధి చేసి చూపాలని, మండలానికి మంజూరైన గురుకుల స్కూల్ ను మండల కేంద్రంలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏళ్లు గడుస్తున్న మండల కేంద్రంలో సొంత భూముల్లో ప్రభుత్వ ఆఫీసులు, గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయలేకపోవడం ఇక్కడి నాయకుల అసమర్ధతకు నిదర్శనం కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు పేద ప్రజలకు 80 గజాల స్థలాలను కేటాయిస్తామని చెప్పడం సిగ్గుచేటని, వారి మేనిఫెస్టోలో కూడా ఈ అంశం ప్రస్తావన తీసుకు రాలేదని మరి వీరే సొంతంగా ప్రకటిస్తున్నారా ప్రజలకు తెలపాలని అన్నారు. మాయ మాటలు చెప్పి ఇంకా ఎన్ని రోజులు ప్రజల్ని మభ్యపెడతారని, మండల కేంద్రంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఇల్లు కోల్పోయిన బాధితులకు ముందు న్యాయం చేసి చూపాలన్నారు. దళిత బంధు, బీసీ బంధు పేరుతో ప్రజల్ని విడదీసి, ఆ బంధులను కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకే ఇచ్చుకున్నారని అన్నారు. రుణమాఫీ కాలేదని రైతులు బాధపడుతున్నారని, ఈ ఎన్నికల్లో కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట అసెంబ్లీ ప్రచార కమిటీ చైర్మన్ బొంగరం రాజిరెడ్డి, నారాయణరావుపేట మండల ప్రధానకార్యదర్శి అశోక్, సీనియర్ నాయకులు, జిల్లెల్ల నవీన్, గూడ రాజిరెడ్డి, బొంగురం మల్లారెడ్డి, మునిగేలా స్వామి, ఎదుళ్ల రాజానర్సు, కొంగరి రాజానర్సు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయులను పరామర్శించిన మైనంపల్లి



పాపన్నపేట మేజర్ న్యూస్: ఇటీవల మృతి చెందిన పాపన్నపేటకు చెందిన రిటైర్డ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రాజు కుటుంబ సభ్యులను మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంగళవారం పరామర్శించారు, ప్రభాకర్ రాజు సోదరులైన సీనియర్ జర్నలిస్టులు మోహన్ రాజు ,నాగరాజు లతో పాటు శ్రీధర్ రాజులను ప్రభాకర్ రాజు మృతి గురించి అడిగి తెలుసుకున్నారు, తమకు మంచి ఆప్తుడైన ప్రభాకర్ రాజు లాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చిన మైనంపల్లి హనుమంతరావు ప్రభాకర్ రాజు మృతికి సంతాపం తెలుపుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నాట్లు వెల్లడించారు, కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కారు గుర్తును భారీ మెజార్టీతో గెలిపించాలి

## ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పద్మావతి



టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కోరంపల్లి దనుర ఏలకుర్తి శేర్ పల్లి గ్రామాల్లో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పద్మావతి గడపగడపన ప్రచారం నిర్వహించారు ఆమె ఓటర్ మహాశయునితో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కారు మళ్లీ గెలిస్తే ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధిలోకి తీసుకొస్తుందని ఆమె ఓటర్ మహాశయులకు వివరించారు ఎన్నికల మేనిఫెస్టో చూపిస్తూ కారు సర్కారు కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని మీరందరూ కారు గుర్తుకు ఓటు వేసి అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థిని చంటి క్రాంతి కిరణ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్. సిద్దయ్య. సర్పంచ్ శ్రీనివాస్. రాజు భూమయ్య. శేఖర్ రెడ్డి. కిరణ్. సత్తయ్య. వసంత్. సుప్రజా భాస్కర్. మానేయ . ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు అధ్యక్షులు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొని విజయవంతం చేశారు

# తెలంగాణ ప్రజాశక్తి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి ప్రచారం

-చింతా ప్రభాకర్, జగ్గారెడ్డి నియోజక వర్గానికి చేసిందేమీ లేదు.

-దొడ్ల.వెంకట్, సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి



సదాశివపేట మేజర్ న్యూస్ : సదాశివపేట మండలంలోని వెంకటపూర్ పలు గ్రామాల్లో తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్యే అభ్యర్థి దొడ్ల వెంకట్ ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ఓటర్ల ను కలిసి తనకు ఓటు వేస్తే నియోజక వర్గానికి అన్ని విధాలా అభివృధి చేసి చూపిస్తానని,ఇంతకు ముందున్న ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్,ప్రస్తుత ఎమ్మెల్యే జగ్గారెడ్డి నియోజకవర్గానికి చేసిందేమీ లేదని,వారి పాలనలో అభివృధి శూన్యం అని ఆయన ఓటర్లకు వివరించారు. ప్రజలు నిజాయితీగా ఓటు వేస్తే తప్పా..సమాజంలో మార్పు రాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్ రాష్ట్ర కార్యదర్శి విరెష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారు అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పద్మావతి

టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కోరంపల్లి దనుర ఏలకుర్తి శేర్ పల్లి గ్రామాల్లో అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి పద్మావతి గడపగడపన ప్రచారం నిర్వహించారు ఆమె ఓటర్ మహాశయునితో మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కారు మళ్లీ గెలిస్తే ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధిలోకి తీసుకొస్తుందని ఆమె ఓటర్ మహాశయులకు వివరించారు ఎన్నికల మేనిఫెస్టో చూపిస్తూ కారు సర్కారు కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని మీరందరూ కారు గుర్తుకు ఓటు వేసి అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థిని చంటి క్రాంతి కిరణ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ప్రచార కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు భక్తుల వీరప్ప ప్రధాన కార్యదర్శి అవినాష్. సిద్దయ్య. సర్పంచ్ శ్రీనివాస్. రాజు భూమయ్య. శేఖర్ రెడ్డి. కిరణ్. సత్తయ్య. వసంత్. సుప్రజా భాస్కర్. మానేయ . ఆయా గ్రామాల టిఆర్ఎస్ కార్యకర్తలు అధ్యక్షులు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొని విజయవంతం చేశారు

## దళిత బంధు ప్రకటనపై సంబురాలు



బెజ్జంకి,సూర్యన్యూస్: ప్రజా ఆశీర్వాద సభలో మానకొండూరు నియోజకవర్గంలోని దళితులందరికి దళిత బంధు పథకం వర్తింపజేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై మండలంలోని దళిత సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రీనివాస్ మాట్లాడారు.దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండలాధ్యక్షుడు దీటి బాలనర్సు ఆయా గ్రామాల దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు.

## ప్రలోభాలపై ప్రత్యేక నిఘా చూపాలి

–పోలీస్ ఆకస్మిక సందర్శనలో సీపీ శ్వేత సూచన
–సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా



బెజ్జంకి,సూర్యన్యూస్: ఎన్నికల ప్రవర్తన నియామవళిని ఉల్లంఘించి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే ఉచిత పంపిణీలు,నగదు,మద్యం వంటి వాటిపై ప్రత్యేక నిఘా చూపాలని సీపీ శ్వేత పోలీస్ సిబ్బందికి సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఏసీపీ సురేందర్ రెడ్డి,సీఐ చేరాలుతో కలిసి సీపీ శ్వేత ఆకస్మికంగా సందర్శించారు.మండలంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ఆరా తీసి ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేల సంబంధిత ఎన్నికల అధికారులను సమన్వయం చేసుకుంటూ పోలీసులు విధులు నిర్వర్తించాలని సీపీ శ్వేత సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియామళిని పటిష్టంగా అమలు చేయాలని ఎస్ఐ నరేందర్ రెడ్డికి,పోలీసులకు సీపీ తెలిపారు.

## ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ రాజర్షి షా



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; సాధారరణ ఎన్నికలలు భాగంగా మంగళవారం మెదక్ నియోజక వర్గం లో ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు, మెదక్ డిగ్రీ కళాశాలలో పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. మెదక్ నియోజకవర్గం లో ఎన్నికల విధులు నిర్వహించే, పి ఓ లు, ఏ పి ఓ లకు ఈ నెల 22,24,25 రోజులలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ ఏర్పాట్లు చేయాలనీ చూచించారు.మెదక్ నియోజక వర్గంలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు మెదక్ ఆర్డీఓ కార్యాలయం లో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇతర నియోజక వర్గం నుంచి వచ్చి ,మెదక్ జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీసు , సెక్టోరియల్ అధికారులకు ఈనెల 23,24,25, తేదీలలో ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఇట్టి విషయాన్ని అభ్యర్థులకు కూడా సమాచారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.అనంతరం మెదక్ ఆర్ డి ఓ కార్యాలయన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు వారికి కేటాయించిన, పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ ప్రక్రియ తీరును నివేదిక రూపంలో అందించాలని తెలిపారు . ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఆర్డీఓ కార్యాలయము లో ఏర్పాటు చేసిన అకౌంటింగ్ సెక్షన్ లోని రికార్డులను పరిశీలించారు అభ్యర్థుల ఖర్చులు రికార్డు నమోదు లో అలసత్వం వహించవద్దని అన్నారు . ఎస్ ఎస్ టి ఎఫ్ ఎస్ టి , టీం ల తనికీలు రికార్డులను ,పత్రిక ప్రకటనలు , పేడ్ న్యూస్ ,టీవీ ప్రకటనలు వంటి వాటిని తప్పని సరిగా నమోదు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ రాజేశ్వర్ , తహసీల్దార్లు నారాయణ ,శ్రీనివాస్ , ఎన్నికలసిబ్బంది పాల్గొన్నారు.

## చేగుంట మండలంలో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్



చేగుంట మేజర్ న్యూస్ :- చేగుంట మండలం కు చెందిన ఇద్దరు మాజీ ప్రజా ప్రతినిధులు బి.ఆర్.ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు .చేగుంట మండల మాజీ జెడ్పిటిసి, చందాయిపేట మాజీ సర్పంచ్ ఆకుల సిద్ధిరాములు ,చేగుంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ సంద్రుగూ స్వామి లు మంగళవారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు.దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆకుల సిద్ధిరాములు, సంద్రుగు స్వామి లకు భారతీయ జనతా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వీరిద్దరూ బిఆర్ఎస్ పార్టీ లో క్రియాశీలక పాత్రను పోషించిన వారు కావడం, ఇద్దరు కూడా మాజి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు కావడం విశేషం .వీరితో పాటు అనేకమంది బిజెపి కండువాలను కప్పుకొని ఆ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు తీగల భూమలింగం గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు చింతాల భూపాల్ ,పార్టీ సీనియర్ నాయకులు గోవింద కృష్ణ ,వెంగళరావు, పాండు, గణేష్ ,చంద్రశేఖర్ ,సాయి రాజ్, గిరి గౌడ్, రఘువీర్ రావ్, రామకృష్ణ ,మహిళా నాయకులు గడ్డమీది సుజాత ,మరుకుక్కుల లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నుండి బిఆర్ఎస్‌లోకి



నారాయణఖేడ్, మేజర్ న్యూస్ :కంగ్టి మండలంలోని ఎన్కెమురి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, యువత ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డిల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ గయ బాయ్ బయటక్ పాటిల్, అమృత్ రావ్, లక్ష్మి పాటిల్, రామ్ రావు, పోలీస్ పాటిల్ బౌ రావు పాటిల్, రామ్ రావ్ పాటిల్, పోలీస్ పాటిల్, బిరదర్ బాబు రావు, బిరదర్ బాపు రావు, చౌకన్ పల్లి భుల్ రెడ్డి,మొనీడే రామప్ప, సంగప్పా, పిరప్ప, శిరోమణి, గాలప్ప హరిజన్, పిరప్పా, హరిజన్,అశోక్ వారిక్, భీమన్న వారిక్, భిమేష్ వారిక్, మహిపాల్ వారిక్, లక్ష్మారెడ్డి గుమ్మడే, హన్మ గౌండ, శర్ను గోనీడ, మొత్తం కుటుంబ సమేతంగా 200 మంది బిఆర్ఎస్ పార్టీలో ఈ కార్యక్రమంలో కంగ్టి మండల పార్టీ అధ్యక్షులు గంగారాం, కంగ్టి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరియు సిద్ధంగిరిగా సర్పంచ్ సిద్దు పటేల్, గ్రామ సర్పంచ్ బాలాజీ పటేల్,ఉప సర్పంచ్ శివరాం, పండర్ రెడ్డి, సిహెచ్. మారుతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ధనాజీ, శర్మప్ప, వివిధ గ్రామ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని చిత్తుగా ఓడించండి

**ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేత మంచాల శ్రీకాంత్**



అంబర్‌పేట, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలు గాలికొదిలేసి ఊసరవెల్లి ల రంగులు మారుస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలసి బిఆర్ఎస్ కు అమ్ముడు పోయిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ను చిత్తుగా ఓడించాలని ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేత మంచాల శ్రీకాంత్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల ఫోరమ్ నేతలు షణ్ముఖ చారి, వై. జోత్స్నా రాణి, అయ్యల సోమయాజులు నాగ శ్రీనివాస్, కోడూరు రవి, సౌకట్ బాలకీర్తి రాణి లతో కలసి మంచాల శ్రీకాంత్ మాట్లాడుతూ సొంత ప్రయోజనాలు తప్ప ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఎల్బీ నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసింది శూన్యం అని, ఒక్క ఎల్బీ నగర్ చౌరస్తా ప్రధాన రహదారి తప్ప నియోజకవర్గం అభివృద్ధి చేసింది ఏమిలేదని, తొంబై శతం రోడ్లన్నీ గుంతలు, గతుకులు తో దర్శనమిస్తున్నాయని, కమిషన్ లు దండుకొని కాలనీల్లో నాసి రకం రోడ్లు వేయించడం వల్ల పెద్ద పెద్ద పగుళ్లు ఏర్పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి కనీస సౌకర్యాలు అందాకా కాలనీల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురికి వాడల్లో నేటికీ ఇళ్ల ముందునుంచే మురికి నీరు ప్రవహిస్తూ ఉంటుందని చెప్పారు. తమ కష్టాల గురించి ఎల్బీ నగర్ నియోజకవర్గం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి పట్టించుకోడని అయన ఆరోపించారు. అత్యంత అవినీతిపరుడు, రాజకీయ మోసకారి, కమిషన్ ల కింగ్ సుదీర్ రెడ్డి ను చిత్తుగా ఓడించి, నిజాయతి పరుడు, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ఎల్బీ నగర్ నియోజకవర్గం ఇండిపెండెంట్ అభ్యర్థుల తరఫున మంచాల శ్రీకాంత్ ప్రజలకు అభ్యర్థించారు.

## ఇతర పార్టీల నుండి బిజెపిలోకి ఆగని చేరికలు

**-బిఆర్ఎస్‌ను ఇంటికి సాగనంపటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారు**

**-ఎల్బీనగర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో హరిజన బస్తీ సిద్ధార్థ స్కూల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంపాపేట్ డివిజన్ ప్రజలు భారీగా తరలివచ్చి బిజెపికి మద్దతు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలనకు ఆకర్షితులై బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మడవెల్లి సాయి కిరణ్, బాలకృష్ణ, వెంకటేష్, సాయిచరణ్ యాదవ్, శివ యాదవ్, నందు, పార్వతి, ఇతర పార్టీ నాయకులు భారీగా చేరారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ గెలువుకోసం అందరం కలిసి పనిచేస్తామని వారు హామీ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ అధికార పార్టీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, ఇక టిఆర్ఎస్ ని ఓడించడమే ధ్యేయంగా ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ప్రజారాజ్యకపాలన బిజెపితోనే సాధ్యమని ప్రజలు గమనించారని ,స్వచ్ఛంగా పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీజేపీ వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వస్తాయి, బెదిరింపు రాజకీయాలు కాకుండా నిజాయితీ విలువలతో కూడిన రాజకీయం బీజేపీతో నే సాధ్యం అన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్ :ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి గారి గెలువు కొరకు చర్లపల్లి డివిజన్ ఆఫీసర్స్ కాలనీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ . ఈ సందర్భంగా బీ ఆర్ ఎస్ పార్టీ మేనిఫెస్టో మరియు కేసీఆర్ గారు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు,మహిళలు,బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అందర్నీ కలుపుకుంటా, ఆదర్శవంతమైన పాలన అందిస్తా

**- జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రచారంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్,**

**- ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్న జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్**





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: తాను గెలిస్తే జూబ్లీహిల్స్ సంపూర్ణ అభివృద్ధి కి కట్టుబడి ఉంటానని, అందర్నీ కలుపుకొని ఆదర్శవంతమైంది పాలనా అందిస్తానని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బోరబండ లో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ తో కలిసి మంగళవారం పర్యటించారు. పేరుకు జూబ్లీహిల్స్ అయినా అభివృద్ధి నోచుకోవఫామ్ లో వెనుకబడి ఉందని, ఎన్నో ప్రాంతాలు సమస్యలతో సతమతం అవుతున్నాయని, జూబ్లీహిల్స్ అభివృద్ధి కి అందరి సహకారం తో ముందుకు వెళ్తానన్నారు.అహంకారం తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా మార్చిన బిఆర్ఎస్ కి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల కార్డును ప్రజలకు వివరిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ బీసీ బందు, మైనారిటీ బందు, పథకాలను బిఆర్ఎస్ బంధు లాగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలకు ఇచ్చుకుంటున్నారని ఆరోపించారు. వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేస్తుందని, అవినీతి తో కూరుకుపోయిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులని గద్దె దించాల్సిన సమయం వచ్చిందని, ఎన్నికలు వచ్చాయని ఓట్ల కోసం, మరొకసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వారికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నవీన్ యాదవ్ మాట్లాడుతూ ..ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల తెలంగాణగా చేసింద్రు అని, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి ఆరు లక్షల రూపాయలు ఇస్తామని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, పేదలందరికీ కాంగ్రెస్ హాయంలోనే న్యాయం జరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, బస్తీ వాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే.. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తాం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : అవకాశం ఇస్తే.. ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని, బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన పట్ల పట్ల ప్రజలు విసుకు చెందారని, ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొని పార్టీ కార్యాలయాలను ఓపెన్ చేస్తూ కార్యకర్తల్లో చైతన్యం నింపుతూ ముందుకు సాగుతున్నారు. బాలాజీ హిల్స్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి కొలన్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను తను దగ్గర ఉండి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించుకోవాలంటే, ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించాలని కోరారు. ఆ తర్వాత ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆ కాలనీకి చెందిన దేవదాస్, దినేష్, ఉమేష్, సీమాన్ సామ్దాస్, సంతోష్ వీరితోపాటు భారీ సంఖ్యలో కాలనీవాసులు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ పాదయాత్రలో జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు పలుకుతూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జూలకంటి లక్ష్మారెడ్డి, ఇంద్ర, మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, క్రాంతి కె.ఎస్.ఆర్ సైన్యం భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పి. విజయా రెడ్డికి టీడీపీ పూర్తి మద్దతు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పి విజయా రెడ్డికి టీడీపీ నియోజకవర్గ నాయకులు పూర్తి సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా మంగళవారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద టీడీపీ నేతలతో కలసి విజయరెడ్డి ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు. నియోజకవర్గం టీడీపీ సమన్వయ కమిటీ సభ్యులు, గత మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ తరవున కార్పొరేటర్లు గా పోటీ చేసిన నాయకులు బాలాజీ గోస్వామి, పి.వంశీకృష్ణ, నల్లెల కిషోర్, ప్రవీణ్, నరసింహ, శ్రీనివాస్ నాయీ తదితరులు ఎన్టీఆర్ ఘాట్ సాక్షిగా కాంగ్రెస్ కు, దివంగత మాజీ సి ఎల్ పి నేత పి. జనార్దనరెడ్డి కుమార్తె విజయరెడ్డి గెలువుకు తెలంగాణ టిడిపి పార్టీ తరవున కృషి చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో విజయా రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఎన్టీఆర్, పీజేఆర్ ల మాదిరిగా ఆమె కూడా మంచి పేరు తెచ్చుకోవాలని బాలాజీ గోస్వామి కోరారు. విజయరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీ వర్గాల మద్దతు తమకెంతో కీలకమని, ఎన్టీఆర్, పీజేఆర్ లు ప్రజల కోసం శ్రమించారని, వారి అడుగుజాడల్లో నడుస్తున్న తనకు టీడీపీ శ్రేణుల మద్దతు ఎంతో ఉపకరిస్తుందన్నారు. అందరిని కలువుకు పోతూ టీడీపీ నాయకుల సూచనల మేరకు ప్రజల్లోకి వెళ్తామని, ఖైరతాబాద్ నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయంగా పని చేస్తామని తెలిపారు

## మెట్రో రైల్లో ప్రచారం నిర్వహిస్తున్న మధు యాష్కీ గౌడ్



ఎల్ బి నగర్, మేజర్ న్యూస్: వినూత్న ప్రచారానికి తెరలేపిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధు యాష్కీ గౌడ్. సాధారణ ప్రజల్లో ఒకడిగా కలిసిపోయి ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి మంగళవారం ప్రయాణం చేసి ప్రయాణికులతో పలు విషయాలపై చర్చించారు. ఐటి ప్రొఫెషనల్స్, ఇతర ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారస్తులతో మాట్లాడి మంచి చెడు తెలుసుకున్నారు.మెట్రో ప్రాజెక్టు 2008లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించింది అని, నేడు నగరవాసులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించడమే కాకుండా సమయాన్ని కూడా ఆదా అయిందని, కాంగ్రెస్ పార్టీ విజనరీ పార్టీ అని, ఏ ప్రాజెక్టు రూపొందించిన భవిష్యత్ తరాలకు బ్రహ్మాండంగా ఉపయోగపడేలా కలకాలం నిలిచేలా ఉంటుందని మధు యాష్కీ ప్రయాణికులకు వివరించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన రెండేళ్లకి ప్రమాద దశకు చేరిందని, నెహ్రూ హయాంలో కాంగ్రెస్ కట్టిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇప్పటికి చెక్కుచెదరలేదని అది కాంగ్రెస్ పార్టీకి ఉన్న నిబద్ధత అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ప్రజాధనం విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తూ, కమిషన్లు, కాంట్రాక్టులు అంటూ తెలంగాణలో విధ్వంసం సృష్టించారని విమర్శించారు. భవిష్యత్తు తరాల నిధిని కాపాడేది కాంగ్రెస్ పార్టీ ఒకటే అని, ప్రజలు విశ్వాసముంచి మీకోసం మీ పిల్లల భవిష్యత్తు కోసం ఈసారి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటేయాలని మధు యాష్కీ కోరారు.

# కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారు.

## సీనియర్ బిఆర్ఎస్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా

కొల్చారం.సూర్య మేజర్ న్యూస్ : కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన.. ఒకరిద్దరు నాయకుల కు.. ప్రజలు తగిన బుద్ధి చెబుతారని. సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు. ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్తా ఎంపీటీసీ. పాల్వంచ అరుణ కృష్ణ గౌడ్. దుర్గాప్రసాద్ గౌడ్లు అన్నారు... గత పది సంవత్సరాలుగా.. మదన్ రెడ్మ. రెడ్డి శాసనసభ అభ్యర్థిగా ఉన్నప్పుడు. అనేక పదవులను అనుభవించి వాటితో పాటు. సంక్షేమ పథకాలను ఈజీగా తీసుకొని. ట్రాక్టర్ హార్వెస్టర్. ఇంటిదగ్గర బాయి దగ్గర. ప్రజలకు వేయాల్సిన బోరుబావిలను తమ ఇంటివద్ద వేసుకొని.. ఇష్టం వచ్చినట్టు వ్యవహరించిన ఆత్మ కమిటీ చైర్మన్ శేఖర్.. వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన కొల్చారంలో భారత రాష్ట్ర సమితి బలంగా ఉందని.. కచ్చితంగా నర్సాపూర్ నియోజకవర్గంలో సునీత లక్ష్మారెడ్డి గెలిచి తీరుతుందని. రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని.. దేశంలో ఎక్కడ లేనివిధంగా కేసీఆర్. సంక్షేమ పథకాలు అందించిన ఘనత ప్రజలందరికీ తెలుసునని.. పార్టీకి ద్రోహం చేసిన వారిని. ప్రజలు వదిలిపెట్టరని తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా వారన్నారు... ఈ కార్యక్రమంలో. పాంద్ర వెంకటేశం. యువత అధ్యక్షులు వనమాల శ్రీధర్. ముత్యం అనిల్ కుమార్. చోరీ గారి భద్ర ప్రవీణ్. మాజీ సొసైటీ డైరెక్టర్ సత్యనారాయణ. చోరీ గారి ఆంజనేయులు. సతీష్.. కమ్మరి శ్రీనివాస్. సారా దుర్గయ్య.. చౌరి గారి సుధాకర్.. తదితరులు పాల్గొన్నారు,

# బీజేపీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



కంగ్టి మేజర్ న్యూస్ ; కంగ్టి మండలంలోని ఎన్కెమురి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు మరియు యువత ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.చేరిన వారిలో మాజీ సర్పంచ్ గయ బాయ్ బయటక్ పాటిల్, అమృత్ రావ్, లక్ష్మీ పాటిల్, రామ్ రావు,పోలీస్ పాటిల్ బౌ రావు పాటిల్, రామ్ రావ్ పాటిల్, పోలీస్ పాటిల్ బిరదర్ బాబు రావు, బిరదర్ బాపు రావు, చౌకన్ పల్లి భుల్ రెడ్డి,మొనీడే రామప్ప,సంగప్పా,పిరప్ప,శిరోమణి,గాలప్ప హరిజన్,పిరప్పా, హరిజన్,అశోక్ వారిక్, భీమన్న వారిక్, భిమేష్ వారిక్, మహిపాల్ వారిక్, లక్ష్మారెడ్డి గుమ్మడే,హన్మ గౌండ, శర్ను గోనీడ, మొత్తం కుటుంబ సమేతంగా 200 మంది బిఆర్ఎస్ పార్టీ లో వచ్చారు. ఈ కార్యక్రమంలో కంగ్టి మండల్ పార్టీ అధ్యక్షులు గంగారాం,కంగ్టి మండల్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మరియు సిద్ధంగిరిగా సర్పంచ్ సిద్దు పటేల్, గ్రామ సర్పంచ్ బాలాజీ పటేల్,ఉప సర్పంచ్ శివరాం, పండర్ రెడ్డి, ఇజి మారుతి రెడ్డి, వెంకట్ రెడ్డి, ధనాజీ, శర్మప్ప, వివిధ గ్రామ సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సంజీవరెడ్డికి ఘన స్వాగతాలు పలుకుతున్న ప్రజలు





నిజాంపేట్ మెజర్ న్యూస్ ;నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి మంగళవారం ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ సంజీవరెడ్డికి డప్పు సప్పులతో టపాసులు పేల్చుతూ ఘన స్వాగతం పలికినా గ్రామ ప్రజలు ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఇంటింటా ప్రచారం నిర్వహించిన మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పట్లోళ్ళ.సంజీవరెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.పి సంజీవరెడ్డిని గెలిపించాలని మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు వినోద్ పాటిల్ శివ రాథోడ్ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ ప్రవీణ్ గౌడ్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీకాంత్ శ్రీను నాయక్ సంగయ్య చరణ్ గౌడ్ సుదర్శన్ నర్సింలు వీర్ శెట్టి సందీప్ స్వామి దాస్ సీమోన్ శివకుమార్ గ్రామ ప్రజలు యువత ఎస్కెఎస్ అభిమానులు పిఎస్ఆర్ అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంగారెడ్డి 9వ వార్డు నుండి బీజేపీలో చేరికలు



సంగారెడ్డి మేజర్ న్యూస్ : సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి 9 వార్డులో పలువురు బీజేపీలో చేరారు. సంగారెడ్డి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో పలు పార్టీల నుండి సుమారు 50 మంది బీజేపీలో చేరారు. బీజేపీ అభ్యర్థి పులిమామిడి రాజు గెలుపు కోసం సైనికుల్లా పనిచేస్తామని పార్టీలో చేరిన వారు అన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్



మునిపల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం, ప్రజాభివృద్ధికే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల నాయకులు రుద్దక్రిష్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్న చెల్మెడ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రుద్రకృష్ణ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఆర్ గ్యారంటీలు ప్రజలను వివరిస్తూ గ్రామంలో పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సతీష్, సీనియర్ నాయకులు రాములు యువత అధ్యక్షుడు రాజు, రుద్ర శ్రీధర్ గ్రామంలోని పెద్దలు యువకులు ప్రచారంలో జోరుగా కొనసాగించారు.

# ఎలక్షన్ లో భాగంగా ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కూతురు శ్రేయ రెడ్డి

నిజాంపేట్ మెజర్ న్యూస్. ; నారాయణఖేడ్ నియో నియోజకవర్గం లోని నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామనికి మంగళవారం ప్రచారంలో భాగంగా గడపగడపకు బిఆర్ఎస్ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కుమార్తె శ్రేయ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ నియోజకవర్గం ఒకప్పుడు ఎలా ఉండే ఇప్పుడు ఎలా ఉంది అభివృద్ధిని చూసి ఓటు వేయాలని శాసనసభ్యులు భూపాల్ రెడ్డి కూతురు శ్రేయ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి గ్రామ సర్పంచ్ బాపు సేటు ఆత్మ చైర్మన్ రామ్ సింగ్ జడ్పిటిసి నరసింహారెడ్డి ఎంపీపీ సుశీలా అంజయ్య పిఎసిఎస్ చైర్మన్ సంగారెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి వార్డ్ మెంబర్లు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ గడ్డ... కాంగ్రెస్ పార్టీ అడ్డ

## చెరుకు ఫ్యాక్టరీ నడవకుండా హరీష్ రావు కుట్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్



జహీరాబాద్ మేజర్ న్యూస్ : జహీరాబాద్ ప్రాంతం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ ఏమ్మెల్యే అభ్యర్థి ఏ. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం రోజు వస్తున్నా మీా కోసంకార్యక్రమంలో భాగంగా కోహిర్ మండలం రెజింతల్, ఖలీల్పూర్, మిర్జాపూర్ (బి), మెటల్కుంట, బసంతపూర్, కలీబేమల్, గణేశ్ పూర్, మామిడ్గి, శేంషల్లాపూర్, వడ్డిగుంజోట్టి, రామతీర్థం, హద్నూర్, రుక్మాపూర్, ముంగి, టేకూర్ గ్రామాలలో డాక్టర్ ఏ. చంద్రశేఖర్ గారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...షుగర్ ఫ్యాక్టరీ నడవకుండా హరీష్ రావు కుట్ర చేస్తున్నారని అన్నారు. పిజి కళాశాల తీసివేసి కళాశాల భూములు అమ్ముకునేందుకు బిఆర్ఎస్ నాయకులు యత్నం చేస్తున్నారు అని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పిజి కళాశాలను కాపాడుకుందాం అని అన్నారు. ఇక్కడ ఎమ్మెల్యే హరీష్ రావు చేతుల్లో జహీరాబాద్ ను పెట్టి ఇక్కడ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అని అన్నారు. ఓటు అనే ఆయుధంతో బిఆర్ఎస్ నాయకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. జహీరాబాద్ నియోజకవర్గ లో ముస్లిం విద్యార్థులను విద్యకు దూరం చేయాలని కుట్ర తో కేసిఆర్ ప్రభుత్వం 37 ఉర్దూ మీడియం స్కూల్స్ మూయించారని అన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని స్కూల్స్ మళ్ళీ ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.